నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మూత్ర విసర్జన చేసిన తర్వాత ఉదూ చేసి, తన మేజోళ్లపై మసాహ్ చేయడాన్ని చూశాను

ఇబ్రాహీం నఖయీ నుండి, హమ్మామ్ ఇబ్న్ హారిథ్ ఉల్లేఖన: జరీర్ మూత్ర విసర్జన చేసిన తర్వాత ఉదూ చేసి, తన మేజోళ్లపై మసాహ్ చేశారు. అప్పుడు ఆయన్ని, 'మీరు ఇలా చేస్తారా?' అని ప్రశ్నించగా, ఆయన ఇలా బదులిచ్చారు: 'అవును, నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మూత్ర విసర్జన చేసిన తర్వాత ఉదూ చేసి, తన మేజోళ్లపై మసాహ్ చేయడాన్ని
చూశాను. అల్-అఅమష్ తెలిపారు: ఇబ్రాహీం ఇలా అన్నారు: 'వారు ఈ హదీథును చాలా ఇష్టపడేవారు; ఎందుకంటే సూరహ్ మాయిదహ్ అవతరించిన తర్వాత జరీర్ ఇస్లాం స్వీకరించడం జరిగింది.'
[ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

జరీర్ బిన్ అబ్దుల్లా రదియల్లాహు అన్హు మూత్ర విసర్జన చేసి, తరువాత ఉదూ చేసినారు. ఆయన తన పాదాలను నీటితో కడగకుండా, తన మేజోళ్ళపై మసహ్ చేసి సరిపెట్టినారు. అప్పుడు ఆయన చుట్టూ ఉన్నవారు ఆయనతో, "మీరు ఇలా చేస్తారా?!" అని అన్నారు. దానికి ఆయన, "అవును, నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మూత్ర విసర్జన చేసి, తరువాత ఉదూ చేసి, తన మేజోళ్ళపై మసహ్ చేయగా చూశాను" అని అన్నారు. ఉదూ ఆయతు ఉన్న సూరతుల్-మాయిదహ్ అవతరించిన తర్వాత జరీర్ ఆలస్యంగా ఇస్లాం స్వీకరించడం, ఖుఫ్ఫైన్ (తోలు సాక్సుల) పై మసహ్ చేయడం ఆ ఆయతు ద్వారా రద్దు చేయబడలేదని సూచిస్తుంది.

https://sunnah.global/hadeeth/te/show/65378